


23న జరిగే అక్షరాస్యత పరీక్షకు ఏర్పాట్లు

విజయనగరం, మార్చి 18(ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఈ నెల 23న నిర్వహించే ప్రాథమిక అక్షరాస్యత పరీక్షకు అన్ని ఏర్పాట్లు చేయాలని డీఆర్‌డీఏ పీడీ ఎ.కళ్యాణ చక్రవర్తి, వయోజన విద్య డీడీ ఎ.సోమేశ్వరరావులు ఆదేశించారు. మంగళవారం డీఆర్‌డీఏ సమావేశ మందిరంలో వివిధ శాఖాధికారులతో సమావేశం నిర్వహించారు. ఉల్లాస్ నవభారత సాక్షరతా కార్యక్రమంలో భాగంగా ఆ రోజు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల మధ్య అభ్యర్థులకు వీలైన సమయంలో మూడు గంటల పాటు పరీక్ష నిర్వహిస్తామన్నారు. ఉత్తీర్ణత సాధించిన తరువాత సార్వత్రిక విద్యా పీఠం ద్వారా అధికారిక ధ్రువీకరణ పత్రం పొందవచ్చని తెలిపారు.

క్వారీ వద్ద లారీలో రిగ్ బ్లాస్టింగ్ యంత్రం





క్వారీ వల్ల ప్రాణాలు పోతాయని భయం వేస్తోందంటున్న ధర్మవరం వాసులు

వారి గుండెల్లో బ్లాస్టింగ్

- క్వారీతో నరకం చూస్తున్నామంటున్న ధర్మవరం ప్రజలు
- భారీ పేలుళ్లతో ఇబ్బందులు
- క్వారీ వాహనం అడ్డగింత..
- మూసేయాలని ఆందోళన
- సీఎంకు ఫిర్యాదు చేస్తామన్న స్థానిక యువకులు

'మీ ఊరు దగ్గరలో క్వారీ వస్తుంది.. మీకు ఇబ్బందేమీ ఉండదు.. పెద్దగా శబ్దాలు రావు.. మీ ఆరోగ్యానికి కాని, పంటలకు కానీ ఎలాంటి సమస్య రాదు' అంటూ అధికారులు చెప్పడంతో క్వారీకి అనుమతించామని, తీరా క్వారీ ప్రారంభించాక నరకం చూస్తున్నామని ఎస్.కోట మండలం ధర్మవరం గ్రామస్థులు వాపోతున్నారు. ప్రభుత్వం తమ గోడు విని క్వారీ మూయించకపోతే తమ ప్రాణాలు పోతాయని ఆవేదన వ్యక్తం చేశారు. కొన్నాళ్లుగా క్వారీ నిర్వహణ తీరుపై అనేక అనుమానాలతో రగిలిపోతున్న వారు మంగళవారం క్వారీ వద్దకు చేరుకుని పేలుడు పదార్థాలను తీసుకొచ్చిన వాహనాన్ని అడ్డుకున్నారు. విలేకరుల వద్ద తమ ఇబ్బందులను వివరిస్తూ కన్నీరు పెట్టారు.



పేలుడు పదార్థాల వ్యాన్‌ను అడ్డుకున్న గ్రామస్తులు

శృంగవరపుకోట రూరల్, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): క్వారీ అంటేనే ధర్మవరం ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. అక్కడి క్వారీ నుంచి ప్రతిరోజూ వింటున్న శబ్దాలకు వణుకుతున్నారు. ప్రాణాలపై ఆశ వదులుకున్నామని కొందరు చెప్పడాన్ని చూస్తుంటే వారు ఏ స్థాయిలో ఇబ్బంది పడుతున్నారో అర్థం చేసుకోవచ్చు. క్వారీ నిర్వహణ తీరుపైనా వారికి అనేక అనుమానాలు ఉన్నాయి. అక్కడ చిన్నయంత్రంతో బ్లాస్టింగ్ చేయాల్సి ఉంది. కానీ 90అడుగుల మేర గోతులు తవ్వి రిగ్‌బ్లాస్టింగ్ చేస్తున్నారని, దీనివల్ల ఇళ్లు దెబ్బతింటున్నాయని, పంట పొలాల్లో దిగుబడి పడిపోయిందని చెబుతున్నారు. చిన్నారులు, వృద్ధుల్లో తరచూ అనారోగ్య సమస్యలు వస్తున్నాయనేది మరో ఆవేదన. పేలుళ్లలో నిషేధిత జిలెటిన్‌స్టిక్స్ వాడుతున్నట్లు వారికి అనుమానాలున్నాయి. కాగా క్వారీ ఏర్పాటుకు ముందు గ్రామంలో ప్రజాభిప్రాయసేకరణ చేపట్టినప్పుడు డీఆర్‌వో, పొల్యూషన్ కంట్రోల్ ఉన్నతాధికారులు వచ్చి గ్రామ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా క్వారీయింగ్ చేస్తారని హామీ ఇచ్చారు. క్వారీకి చుట్టుపక్కల ప్రాంతాల్లో చెట్లు పెంపకం, వైద్య శిబిరాలు చేపడ్తారని, పాఠశాలల అభివృద్ధికి క్వారీ నిర్వాహకులు సహకారం అందిస్తారని (మిగతా 8వ పేజీలో..)



మాంగనీసు ముడిసరుకు కోసం తవ్విన రాళ్లను గుట్టలుగా వేసిన దృశ్యం

బంకురువానివలసలో మళ్లీ మైనింగ్

- గుట్టుచప్పుడు కాకుండా అక్రమ తవ్వకాలు

బొబ్బిలి/రూరల్, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): బొబ్బిలి మండలం పారాది పంచాయతీ బంకురువానివలస గ్రామంలో అక్రమ మైనింగ్ కార్యకలాపాలు మళ్లీ ప్రారంభమయ్యాయి. గతంలో అక్రమ మైనింగ్‌ను అధికారులు అడ్డుకున్నారు. మళ్లీ 15 రోజుల నుంచి గుట్టుచప్పుడు కాకుండా తవ్వకాలను చేపట్టారు. ఈ తవ్వకాల కోసం సుమారు 60, 70 మంది కూలీలను వినియోగిస్తున్నారు. వీరంతా ప్రతిరోజూ వేకువజామునుంచి ఉదయం పదిగంటల వరకు పనిచేస్తారు. తవ్వకాలు జరుగుతున్న ప్రాంతానికి ఎవరూ వెళ్లకుండా చూసుకుంటున్నారు. దారికి అడ్డంగా ముళ్లకంపలు వేశారు. దీనిపై గ్రామానికి చెందిన కొంతమంది యువకులు అధికారులకు ఫిర్యాదుచేశారు. ఆర్డీవో ఆదేశాల మేరకు తహసీల్దారు మల్లపురెడ్డి శ్రీను స్పందించి ఆర్‌ఐ రామ్‌కుమార్‌ను పంపించారు. ఆర్‌ఐ సోమవారం గ్రామానికి వెళ్లి (మిగతా 8వ పేజీలో..)

ఒకే గదిలో మూడు తరగతులు

- వెంకటరమణపేట ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత
- మూలకు చేరిన ఆర్వో ప్లాంట్
- కట్టెల పొయ్యిపై వంట

8

సమయ పాలన పాటించండి

- జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి జీవనరాణి

వల్లంపూడి ఎస్‌ఐపై అట్రాసిటీ కేసు

నేటి నుంచి ఆధార్ స్పెషల్ డ్రైవ్

7

రైల్వే లైన్ తెరపైకి వస్తూ.. పోతూ

- ముందుకు పడని అడుగులు
- గత ఏడాది జూలైలో సర్వే
- డీపీఆర్‌కు ఆమోదం
- అటు తరువాత ఊసేలేని వైనం
- నిరాశలో రాజాం, పాలకొండ నియోజకవర్గాల ప్రజలు

రాజాం, మార్చి18(ఆంధ్రజ్యోతి): రాజాం రైల్వేలైన్ విషయంలో ఒక అడుగు ముందుకు.. మూడు అడుగులు వెనక్కి అన్నచందంగా పరిస్థితి తయారైంది. రాజాం మీదుగా రైల్వేలైన్ కావాలని దశాబ్దాలుగా ఆ ప్రాంతీయులు కోరుతున్నారు. ఏడాదికోమారు ఉన్నతాధికారులు వచ్చి హామీలివ్వడం.. అదిగో ఇదిగో అంటూ కాలయాపన తప్ప లైన్ మంజూరు కావడం లేదు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత డీపీఆర్ రూపంలో అయితే కదలిక వచ్చింది. ఆ తర్వాత ఇంతవరకూ రైల్వేలైన్ నిర్మాణం విషయమై కేంద్ర రైల్వేశాఖ నుంచి స్పష్టత రాలేదు.

విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు గత ఏడాది జూలై 29న లోక్‌సభలో తొలి ప్రసంగం చేశారు. రాజాం ప్రాంతానికి దశాబ్దాలుగా రైల్వేలైన్ నిర్మాణం కలగానే ఉండిపోయిందని ఆ ప్రాంత ఆకాంక్షను ప్రస్తావించారు. దీనికి సంబంధించి సర్వేకు అనుమతిచ్చామని.. డీపీఆర్‌కు ఆమోదం తెలిపామని సంబంధించి శాఖ ప్రకటించింది కానీ దాదాపు ఎనిమిది నెలలు అవుతున్నా రైల్వేలైన్ నిర్మాణానికి సంబంధించి ఎటువంటి పురోగతి లేదు. దీంతో ఈ ప్రాంతీయులు మళ్లీ నిరాశ పడుతున్నారు.

దశాబ్దాలుగా ఇదే తంతు

ఉమ్మడి శ్రీకాకుళం జిల్లాలో రాజాం ఉన్నప్పుడు పొందూరు నుంచి రాజాం మీదుగా పార్వతీపురం లైన్‌కు కలుపుతూ ప్రత్యేక రైల్వే లైన్ నిర్మించాలన్నది ప్రతిపాదన. ఈ అంశం దశాబ్దాలుగా బుట్టదాఖలవుతూ వచ్చింది. తాజాగా విజయనగరం నుంచి రాజాం మీదుగా పలాసకు కలుపుతూ రైల్వేలైన్ నిర్మాణ సర్వేకు సంబంధించిన డీపీఆర్‌ను కేంద్రం ఆమోదించింది. కానీ ఇది ఏ స్థాయిలో ఉందో తెలియని పరిస్థితి. విజయనగరం నుంచి రాజాం, పాలకొండ, కొత్తూరు, పర్లాకిమిడి, మెళియాపుట్టి మీదుగా పలాసకు 142 కిలోమీటర్ల రైల్వేలైన్ నిర్మాణం చేపట్టాలన్నది కొత్త ప్రణాళిక. ఈ రైల్వేలైన్ నిర్మాణమైతే.. ఉత్తరాంధ్రలోని మూడు జిల్లాలతో పాటు ఒడిశాలోని ఒక జిల్లాకు ప్రయోజనం చేకూరనుంది. ప్రజా రవాణాతో పాటు పారిశ్రామికాభివృద్ధి, గిరిజన ఉత్పత్తుల రవాణా, మార్కెటింగ్‌కు మరింత అనుకూలత ఏర్పడనుంది. పర్యాటకంగానూ (మిగతా 8వ పేజీలో..)





వివరాలు సేకరిస్తున్న సచివాలయ ఉద్యోగులు(ఫైల్)

సర్వే ఆలస్యం

- గడువులోగా పూర్తికావడం కష్టమే
- పేదరిక రహిత సమాజం కోసం సర్వే తలపెట్టిన ప్రభుత్వం
- ఇంటింటికీ వెళ్తున్న గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు
- సందేహాలతో ముందుకురాని ప్రజలు

"మీ ఇంట్లో ఎంతమంది ఉన్నారు.. ఎంతవరకు చదువుకున్నారు.. రాష్ట్రం బయటకు వలస వెళ్లారా.. వ్యవసాయ భూమి ఉందా.. ప్రభుత్వ, సామాజిక పెన్సన్ పొందుతున్నారా.. సొంత ఇల్లా.. వాహనం ఉందా.." పేదరికంలో ఉన్న కుటుంబాలను గుర్తించేందుకు గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులు చేపట్టిన సర్వేలో అడుగుతున్న ప్రశ్నలివి. పేదరిక రహిత సమాజం కోసం పీ-4 విధానం అమలు చేయాలని భావించిన ప్రభుత్వం ముందుగా సర్వేకు ఆదేశించింది. అయితే ఇందులో అడుగుతున్న ప్రశ్నలకు సమాధానం చెప్పడానికి చాలా మంది ముందుకు రావడం లేదు. దీనివల్ల సర్వే ఆలస్యమవుతోంది.

శృంగవరపుకోట, మార్చి 18(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం, ప్రయివేటు, ప్రజల భాగస్వామ్యంతో పేదరిక రహిత సమాజం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పీ-4 విధానం తీసుకొస్తున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇందుకోసం ముందుగా సర్వే తలపెట్టారు. సర్వే ద్వారా ఎంపిక చేసిన పేద కుటుంబాలను ఆర్థికంగా పైకి తెచ్చేందుకు ప్రయత్నిస్తారు. తద్వారా పేదరికం లేని సమాజం స్థాపించాలనేది సీఎం ఆలోచన. జిల్లాలో 5,20,900 కుటుంబాలు ఉన్నాయి. ప్రజల స్థితిగతులపై గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులు ఇంటింటికీ వెళ్లి సర్వే చేస్తున్నారు. ప్రభుత్వం సూచించిన 27 ప్రశ్నల ద్వారా సమాచారం సేకరిస్తున్నారు. సర్వే దాదాపు పూర్తికావొచ్చిందంటున్నారు. కానీ ఇంతవరకు మూడు లక్షల కుటుంబాల లోపే సర్వే జరిగినట్లు తెలుస్తోంది. సర్వేలో (మిగతా 8వ పేజీలో..)

పోటెత్తిన భక్తజనం

- ఘనంగా పోలిపల్లి పైడితల్లి మారుజాతర
- రోజంతా కిటకిటలాడిన క్యూలు
- మొక్కులు చెల్లించుకున్న వందలాది మంది



6

కొబ్బరికాయలు అందిస్తున్న భక్తులు



పైడిమాంబకు నృత్య నీరాజనం

6

ఆకట్టుకున్న నృత్య కళాశాల విద్యార్థినుల ప్రదర్శన



6

ఇస్రో రమ్మంటోంది

- తొమ్మిదో తరగతి విద్యార్థులకు అవకాశం
- నోటిఫికేషన్ విడుదల
- దరఖాస్తుకు గడువు తేదీ 23

నిరుద్యోగులకు బాసటగా..!

● విభిన్న రూపాల్లో 'స్టూడెంట్ సక్సెస్ సొసైటీ' సేవలు



విద్యార్థినికి పుస్తకాలు అందిస్తున్న నిర్వాహకులు

(విజయనగరం రూరల్)

స్వచ్ఛంద సేవా సంస్థలు..సంఘాలు వివిధ రూపాల్లో సమాజానికి అందిస్తున్న సేవలను వెలకట్టలేం. ఈ కోవలోకే వస్తోంది నాలుగేళ్ల క్రితం ఏర్పాటైన 'స్టూడెంట్ సక్సెస్ సొసైటీ' సంస్థ. వివిధ పోటీ పరీక్షలకు హాజరయ్యే వారికి దిశానిర్దేశం చేయడమే లక్ష్యంగా ఈ సంస్థ ముందుకు వెళుతోంది. అడిగిన ప్రశ్నలు, సలహాలకు వాట్సాప్ గ్రూపుల ద్వారా సమాధానాలు ఇవ్వడమే కాకుండా... నిపుణులతో వివిధ అంశాలపై అవగాహన కల్పిస్తోంది. పోటీ పరీక్షలకు హాజరయ్యే వారికి ఇవి ఎంతగానో మేలు చేస్తున్నాయి. ఈ వాట్సాప్ గ్రూప్‌లో వార్తా పత్రికలు, వివిధ పోటీ పరీక్షలకు సంబంధించిన మెటీరియల్, కరెంట్ అఫైర్స్‌ను పీడీఎఫ్ రూపంలో అందిస్తున్నారు. ఇవే కాకుండా నిరుద్యోగ యువతీ, యువకుల కోసం ప్రైవేటు, ప్రభుత్వ నోటిఫికేషన్లు వచ్చిన వెంటనే వీరు పూర్తి వివరాలలో గ్రూప్ ద్వారా అందించి... నిరుద్యోగులకు బాసటగా నిలుస్తున్నారు. దీంతో పాటు నెల, రెండు నెలలకు ఒకసారి కెరీర్ గైడెన్స్, ప్లానింగ్ తదితర వాటిపై వర్క్‌షాపులను కూడా నిర్వహించి స్టూడెంట్ సక్సెస్ సొసైటీ నిరుద్యోగులకు తన వంతు సాయం అందిస్తోంది.

నిరుద్యోగులకు ఉపయోగం



పైసా ఖర్చు లేకుండా ఇంటి వద్దనే ఉంటూ... విద్య, ఉద్యోగాలకు సంబంధించిన సమాచారం స్టూడెంట్ సక్సెస్ సొసైటీ వాట్సాప్ గ్రూప్ ద్వారా అందుతోంది. మరోవైపు నిరుద్యోగులకు ఉద్యోగాలకు సంబంధించి మెటీరియల్, ఇతరత్రా సలహాలు, సూచనలు కూడా అందుతున్నాయి. నిరుద్యోగులకు వీరి సేవలు ఎంతో ఉపయోగకరంగా ఉంటున్నాయి.

- జి.యువశ్రీ, విద్యార్థిని, పార్వతీపురం

పేద విద్యార్థులకు ఎంతో మేలు



స్టూడెంట్స్ సక్సెస్ సొసైటీ సంస్థ, వాట్సాప్ గ్రూప్ ఏర్పాటై నాలుగేళ్ల పూర్తయింది. ఈ నాలుగేళ్ల కాలంలో ఎంతో మంది పేద విద్యార్థులు, నిరుద్యోగులకు ఈ సంస్థ సేవలు అందించింది. ముఖ్యంగా వాట్సాప్ ద్వారా విలువైన సూచనలు, సలహాలు, ఎటువంటి ఖర్చు లేకుండా అందిస్తున్నారు. ప్రస్తుతం నేను డీఎస్సీకి ప్రిపేర్ అవుతున్నాను. నాకు కావలసిన మెటీరియల్‌ను వాట్సాప్ ద్వారా అందిస్తున్నారు. అదే విధంగా కరెంట్ అఫైర్స్, వార్తా పత్రికలు, ఇలా ఎంతో మెటీరియల్ అందుతోంది. దీని వల్ల ఇంటి వద్దనే డీఎస్సీకి ప్రిపేర్ అవుతున్నాను. ఇది నిరుద్యోగులకు ఎంతో ఉపయోగకరంగా ఉంది.

- యమున, విద్యార్థిని

ఇస్రో రమ్మంటోంది



● తొమ్మిదో తరగతి విద్యార్థులకు అవకాశం
● నోటిఫికేషన్ విడుదల
● దరఖాస్తుకు గడువు తేదీ 23

రాజాం రూరల్, మార్చి 18(ఆంధ్రజ్యోతి): భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) విద్యార్థులకు ఆహ్వానం పలుకుతోంది. అంతరిక్ష విజ్ఞానంపై తొమ్మిదో తరగతి విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ఇస్రో ఏడాదికోమారు యువ విజ్ఞాన కార్యక్రమం (యువికా) నిర్వహిస్తోంది. దీని కోసం నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో సైన్స్‌పై ఆసక్తిని పెంచడంతో పాటు వారికి స్పేస్ టెక్నాలజీ, సైన్స్ అప్లికేషన్స్‌పై ప్రాథమిక పరిజ్ఞానాన్ని అందించే దిశగా ఏటా ఈ కార్యక్రమం నిర్వహిస్తోంది. దీనికోసం ఈ ఏడాది ఫిబ్రవరి 24న నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈనెల 23 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తుకు అవకాశం ఉంది.

ఎవరు అర్హులంటే..

యువికాలో భాగంగా ఇప్పటికే రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభమైంది. ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో తొమ్మిదో తరగతి చదువుతున్న ఆసక్తి గల విద్యార్థులు ఈనెల 23 వరకూ ఆన్‌లైన్‌లో డబ్ల్యు.డబ్ల్యు.డబ్ల్యు. ఐఎస్ఆర్ఓ.జీఓవీ.ఇన్ వెబ్‌సైట్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చును. ఎనిమిదో తరగతిలో వచ్చిన మార్కులకు 50 శాతం వెయిటేజీ ఇస్తారు. వీటితో పాటు స్పేస్, సైన్స్‌క్లబ్‌లలో ఉంటే మరో 5 శాతం వెయిటేజీ ఇస్తారు. వీటితో పాటు సైన్స్ క్లబ్‌లలో జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో సైన్స్ వ్యాసరచన, వక్తృత్వ పోటీలలో ప్రతిభ కనబరిచి ఉంటే అదనంగా 10 శాతం వెయిటేజీ ఇస్తారు. ఎన్‌సీసీ, స్కౌట్స్, గైడ్స్‌గా ఉంటే గ్రామీణ ప్రాంత విద్యార్థులకు 20 శాతం, పట్టణ ప్రాంత విద్యార్థులకు 5 శాతం వెయిటేజీ ఇవ్వనున్నట్లు నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు.

ఇదీ షెడ్యూల్

● ఆన్‌లైన్‌లో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి.. ఏప్రిల్ 7న ఎంపికైన విద్యార్థుల జాబితా ప్రకటిస్తారు.
● మే 18న విద్యార్థులను ఆహ్వానిస్తారు.
● మే 19 నుంచి 30 వరకూ యువికా - 2025 కార్యక్రమాన్ని నిర్వహిస్తారు.
● మే 31న ముగింపు సందర్భంగా ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేస్తారు.
● యువికా కార్యక్రమానికి ఎంపికైన విద్యార్థులకు ప్రయాణం, వసతి, భోజన సదుపాయాలను ఇస్రో ఉచితంగా సమకూరుస్తుంది.
● యువికా కార్యక్రమంలో ఎంపికైన వారిని 14 రోజుల పాటు ఇస్రోకి చెందిన వివిధ రాష్ట్రాలలోని స్పేస్ కేంద్రాలకు తీసుకెళ్తారు. అక్కడ సైన్స్‌కు సంబంధించిన వింతలు, విశేషాలు, నవగ్రహాల సముదాయం తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తారు. అంతేకాకుండా వివిధ అంశాలపై నేరుగా శాస్త్రవేత్తలతో మాట్లాడే అవకాశం కల్పిస్తారు.

ఏడు కేంద్రాలలో..

భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) దేశంలోని ఏడు కేంద్రాలలో యువికా కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. మన రాష్ట్రంలోని సూళ్లూరుపేట, డెహ్రాడూన్(ఉత్తరాఖండ్), తిరువనంతపురం (కేరళ), బెంగళూర్, (కర్ణాటక) అహ్మదాబాద్ (గుజరాత్), హైదరాబాద్ (తెలంగాణ), షిల్లాంగ్ (మేఘాలయ)లలో ఇస్రో ఈ కార్యక్రమాలను నిర్వహిస్తోంది.

పెరుగుతున్న అవగాహన

గతంతో పోలిస్తే ఇస్రో, నాసా కార్యక్రమాలపై విద్యార్థులలో అవగాహన పెరుగుతోంది. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఎక్కువ అవకాశాలు ఉండడంతో వారు సైతం ఆసక్తి కనబరుస్తున్నారు. గతంలో రాజాంకు చెందిన ఓ ఉపాధ్యాయుడి కుమార్తె నాసాకు, మరో విద్యార్థి ఇస్రోకు ఎంపికయ్యారు. ఆసక్తి, అర్హతలు ఉన్న విద్యార్థులు ఈనెల 23లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.

- పండూరు వేణుగోపాల్, సైన్స్ ఉపాధ్యాయుడు



ఊరు కట్టడి కార్యక్రమంలో పూజారి, స్థానికులు

ఘనంగా పరదేశమ్మ అనుపోత్సవం

బాడంగి, మార్చి 18(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో మంగళవారం పరదేశమ్మ గ్రామ దేవత అనుపోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఏటా శివరాత్రి వెళ్లిన రెండు వారాలకు ఈ పండగను నిర్వహించడం ఆనవాయితీ. ఉదయం నుంచి బాడంగి గ్రామంతో పాటు చుట్టుపక్కల గ్రామాలైన ముగడ, పిన్నవలస, కోడూరు, పూడివలస, పిన్నవలస, లక్ష్మీపురం, గొల్లాది గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు. పసుపు కుంకుమ, చీరలను మొక్కుబడిగా చెల్లించారు. మధ్యాహ్నం మూడు గంటల నుంచి మేళతాళాలు, కోలాటాలతో అమ్మవారిని గద్దె దగ్గర ఉంచి పండగను ముగించారు. అనంతరం పూజారి ఊరి కట్టడి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్, ఎంపీటీసీలు కండి రమేష్, దేవరాపల్లి శ్రీను, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

విశ్వశాంతి కోసం కల్యాణం

కొత్తవలస, మార్చి 18(ఆంధ్రజ్యోతి): కొత్తవలస-కె.కోటపాడు రోడ్డులోని గోవింద మహాదేవి సమేత వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో మంగళవారం విశ్వశాంతి కల్యాణం ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో విజయనగరానికి చెందిన లక్కోజు ఓంకార్ ఆచార్య సిద్ధాంతి ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి కొత్తవలస సర్పంచ్ మచ్చ రామస్వామి, మాజీ ఎంపీపీ గొరపల్లి జయప్రకాష్, టీడీపీ నాయకులు లాలం అర్జునరావు, నక్కరాజు చినరాము, లెంక శ్రీను తదితరులు హాజరయ్యారు. అనంతరం అన్న సమారాధన చేశారు.



కల్యాణం నిర్వహిస్తున్న దృశ్యం



నృత్య ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థినులు

పైడిమాంబకు నృత్య నీరాజనం

విజయనగరం రూరల్, మార్చి 18(ఆంధ్రజ్యోతి): ఉత్తరాంధ్ర ప్రజల ఆరాధ్యదైవం, సిరులతల్లి పైడిమాంబకు నృత్య నీరాజనాలు అర్పించారు. ప్రతి మంగళవారం మూడు లాంతర్ల రోడ్డులో ఉన్న పైడిమాంబ చదురుగుడి వద్ద ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమా లు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఇందులో భాగంగా మంగళవారం సాయంత్రం నగరంలోని నర్తనశాల నృత్య కళాశాల విద్యార్థులు చేసిన నృత్యాలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. వివిధ భక్తి గీతాలు, పైడిమాంబ మీద రూపొందించిన గీతాలకు విద్యార్థినీ, విద్యార్థులు నృత్యం చేసి... భక్తుల నుంచి ప్రశంసలు అందుకున్నారు.



సంప్రదాయ పాటలు పాడుతున్న భక్తులు

ఘనంగా గావు పండుగ

బొబ్బిలి, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): బొబ్బిలి పట్టణంలోని కంచరవీధి జంక్షన్‌లో గంగాదేవి మాత పూజ (గావు పండుగ)ను మంగళవారం రెండో రోజు ఘనంగా నిర్వహించారు. కూరాకుల సామాజిక వర్గానికి చెందిన కర్రి కుటుంబీకులు ఈ పండుగను నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

పోటెత్తిన భక్తజనం

● ఘనంగా పోలిపల్లి పైడితల్లి మారు జాతర

రాజాం రూరల్, మార్చి 18(ఆంధ్రజ్యోతి): రాజాంలో పోలిపల్లి పైడితల్లి అమ్మవారి ఆలయం మంగళవారం భక్తులతో కిటకిటలాడింది. అమ్మవారి మారుజాతర సందర్భంగా వందలాది మంది భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. మొక్కులు తీర్చుకున్నారు. కొంతమంది తలనీలాలు సమర్పించారు. వనంగుడి వద్ద పసుపు కుంకుమలు సమర్పించారు. వేకువఝాము నుంచే అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు బారులు తీరారు. ఈనెల 9 నుంచి 11 వరకూ అమ్మవారి 99వ వార్షిక జాతర మహోత్సవాలు జరిగిన విషయం తెలిసిందే. అయితే అనివార్య కారణాల వల్ల జాతర సందర్భంలో అమ్మవారిని దర్శించుకునే అవకాశం లేని భక్తులు మరుసటి మంగళవారం అమ్మవారి దర్శించుకోవడం ఆనవాయితీగా వస్తోంది. అమ్మవారి జాతరను పురస్కరించుకుని ఆలయ ప్రాంగణంలో ఎస్వీఆర్ కళా పరిషత్ అధ్యక్షుడు సలాది తులసీదాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నసమారాధనను రాజాం మున్సిపల్ కమిషనర్ రామఅప్పలనాయుడు ప్రారంభించారు. సుమారు నాలుగు వేల మంది అమ్మవారి అన్నప్రసాదాలను స్వీకరించారు. కార్యక్రమంలో దేవస్థానం ఈవో బలివాడ వెంకట మాధవరావు, వంశపారంపర్య ధర్మకర్త వాకచర్ల దుర్గాప్రసాద్, గంధి గోపి, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు



అలంకరణలో అమ్మవారు



మొక్కులు చెల్లించేందుకు వెళ్తున్న దృశ్యం

వైభవంగా పోలమాంబ 8వ వారం జాతర



చదురుగుడి వద్ద అమ్మవారి దర్శనానికి క్యూలో ఉన్న భక్తులు

మక్కువ, మార్చి 18(ఆంధ్రజ్యోతి): ఉత్తరాంధ్రుల ఆరాధ్యదేవత, కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా పేరుగాంచిన శంబర పోలమాంబ అమ్మవారి 8వ వారం జాతర మంగళవారం వైభవంగా జరిగింది. ఎప్పటిలాగే భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారరు. తెల్లవారుజాము నుంచే చదురుగుడి, వనంగుడి వద్ద ఏర్పాటు చేసిన క్యూలైన్లు భక్తులతో నిండిపోయాయి. గోముఖి నది చెంత భక్తులు అమ్మవారికి కోళ్లు, చీరలు, మొక్కులు, తలనీలాలు సమర్పించుకున్నారు. వనంగుడి వద్ద వేపచెట్టుకు మహిళలు ప్రత్యేక కుంకుమ పూజలు చేశారు. చదురుగుడి, వనంగుడి పరిసరాల తోటల్లో వంటావార్పులు, భోజనాలు చేసి.. భక్తులు సేదతీరారు. ఎండల దృష్ట్యా అమ్మవారి దర్శనానికి క్యూలైన్‌లో వేచి ఉన్న భక్తులకు సేవా సంఘాలు తాగునీటిని పంపిణీ చేశాయి. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ ఈవో వీవీ సూర్య నారాయణ ఏర్పాట్లు చేశారు. అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఎస్ఐ ఎం.వెంకటరమణమూర్తి బందోబస్తు ఏర్పాటు చేశారు.

రోడ్డుకు మంచి రోజులొచ్చాయి!

గంట్యాడ, మార్చి 18(ఆంధ్రజ్యోతి): ఎట్టకేలకు గుంతల రోడ్లకు మోక్షం లభించింది. మరమతులకు గురైన రహదారులు బాగుపడ్డాయి. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఐదు సంవత్సరాల్లో గ్రామాల్లో రహదారులకు ఒక్క పైసా కూడా కేటాయించలేదు. దీంతో రోడ్లు అధ్వానంగా మారాయి. వర్షాలు కురిసే సమయంలో రహదారులు చెరువులను తలపించాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గుంతల రోడ్లపై ప్రత్యేక దృష్టి పెట్టింది. మరమ్మతులకు గురైన రహదారులకు నిధులు మంజూరు చేసింది. కొటారుబిల్లి కూడలి నుంచి వసంత గ్రామానికి వెళ్లే రహదారి మరమ్మతులకు గురికావడంతో ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. దీంతో రోడ్డు పనులను చేపట్టారు. దీంతో ఒక్కసారిగా వాటి రూపుమారాయి. దీనిపై వాహన చోదకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



← గతంలో చంద్రంపేట-సిరిపురం రోడ్డు దుస్థితి



గోతులు పూడ్చిన తర్వాత చంద్రంపేట-సిరిపురం రోడ్డు →

అసెంబ్లీ ఆవరణలో అరకు కాఫీ స్టాల్


స్టాల్‌ను ప్రారంభిస్తున్న స్పీకర్, డిప్యూటీ స్పీకర్

రాజాం/ పార్వతీపురం, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): అసెంబ్లీ ఆవరణలో మంగళవారం అరకు కాఫీ స్టాల్‌ను స్పీకర్ అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘు రామకృష్ణంరాజు ప్రారంభించారు. కార్యక్రమంలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌తో పాటు మంత్రి సంధ్యారాణి, రాజాం ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సంధ్యారాణి.. గిరిజనుల వద్ద నుంచి కొనుగోలు చేసిన అటవీ ఉత్పత్తులతో పాటు జీసీసీ ద్వారా విక్రయిస్తున్న అటవీ ఉత్పత్తుల ప్యాకెట్‌ను సీఎం చంద్రబాబుకు అందజేశారు.

జూడో విజేతలకు అభినందనలు


విజేతలను అభినందిస్తున్న జేసీ సేతు మాధవన్

నెల్లిమర్ల, మార్చి 18(ఆంధ్రజ్యోతి): జూడో పోటీల్లో విజేతలుగా నిలిచిన నెల్లిమర్ల కేజీబీవీ విద్యార్థినులను జేసీ సేతు మాధవన్ మంగళవారం అభినందించారు. ఈ నెల 9న స్థానిక విజ్జీ స్టేడియంలో జరిగిన ఎంపికల్లో నెల్లిమర్ల కేజీబీవీకి చెందిన 8 మంది విద్యార్థినులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. రాష్ట్రస్థాయి పోటీలు ఈ నెల 15, 16 తేదీల్లో విజయవాడ ఐజీఎంసి స్టేడియంలో జూనియర్ చాంపియన్‌షిప్ పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థినులను జేసీ అభినందించారు. కార్యక్రమంలో డీఈవో మాణిక్యంనాయుడు, కేజీబీవీ ప్రిన్సిపాల్ బి.ఉమ, పీడీ ఎస్.రమ ఉన్నారు.


వినతిపత్రాన్ని అందజేస్తున్న కళా

సీఎంను కలిసిన కళా

చీపురుపల్లి, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): అమరావతిలోని సీఎంవోలో ముఖ్యమంత్రి చంద్రబాబును ఎమ్మెల్యే కిమిడి కళా వెంకట రావు మంగళవారం కలిశారు. నియోజక వర్గంలోని సమస్యలపై మాట్లాడారు. ఆర్ ఈసీఎస్ పునరుద్ధరణ, తోటపల్లి వంటి సమ స్యలను ముఖ్యమంత్రికి వివరించి వినతి పత్రాలను అందజేశారు. సమస్యల పరిష్కా రానికి చొరవ చూపించాలని విజ్ఞప్తి చేశారు. ఇందుకు ముఖ్యమంత్రి సానుకూలంగా స్పం దించినట్టు ఎమ్మెలే కళా తెలిపారు.

నేటి నుంచి ఆధార్ స్పెషల్ డ్రైవ్

విజయనగరం కలెక్టరేట్ మార్చి 18 (ఆంధ్ర జ్యోతి): జిల్లాలో అన్ని మండలాలు, మున్సిపల్ కార్పొరేషన్‌లో ఆధార్ స్పెషల్ డ్రైవ్‌ను బుధ వారం నుంచి నిర్వహించనున్నట్టు జిల్లా సచి వాలయం కో-ఆర్డినేటర్ అశోక్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ డ్రైవ్‌లో ఆధార్‌కార్డు లేని చి న్న పిల్లలకు న్యూ ఆధార్ ఎనోరోల్‌మెంట్ చే యించుకున్న పిల్లలకు బయోమెట్రిక్ నమో దు, ఆధార్ నెంబరుకు ఫోన్ అనుసంధానం, చిరునామా, ఇతరత్రా మార్పులు చేసుకో వచ్చని తెలిపారు..

రాజకీయ నాయకులతో సమావేశం

శృంగవరపుకోట, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): శృంగవరపుకోట రెవెన్యూ కార్యాలయంలో మంగళవారం నియోజకవర్గ ఎన్నికల అధికారి, ప్రత్యేక ఉప కలెక్టర్ మురళీ.. రాజకీయ పార్టీ ల నాయకులతో సమావేశం నిర్వహిం చారు. ఓటరు నమోదు, జాబితాల గురించి చర్చిం చారు. తహసీల్దారు అరుణకుమారి, ఎన్నికల డీటీ సునీత తదితరులున్నారు.

క్షయపై అప్రమత్తం

కొత్తవలస, మార్చి 18(ఆంధ్రజ్యోతి): క్ష య వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలని వి య్యంపేట పీహెచ్‌సీ వైద్యాధికారి గోపాల కృ ష్ణ తెలిపారు. మంగళవారం నిమ్మలపాలెంలో క్షయ వ్యాధిపై అవగాహన కార్యక్రమాన్ని ని ర్వహించారు. రెండు వారాలను మించి దగ్గు తగ్గకుండా ఉంటే వెంటనే పరీక్షలను చేయిం చుకోవాలన్నారు. జ్వరం, ఆకలి మందగించ డం, బరువు తగ్గడం, క్షయవ్యాధి లక్షణాలన్నా రు. క్షయ వ్యాధి అంటు వ్యాధి అని ఒకరి నుంచి ఒకరికి వివిధ రకాలుగా వ్యాప్తి చెందే అవకాశం ఉందన్నారు

బోరు బావులకు మరమ్మతులు

రాజాం, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): వేసవి నేపథ్యంలో మండలంలోని 398 బోరు బావు లకు మరమ్మతులు చేయిస్తామని ఎంపీడీవో శ్రీనివాసరావు తెలిపారు. మంగళవారం ఆయ న విలేకరులతో మాట్లాడారు. సమ్మర్ క్రాష్ కార్యక్రమాన్ని జడ్పీటీసీ సభ్యుడు బండి నర్సిం హులు ప్రారంభించారన్నారు.

భూముల రీ-సర్వేపై ర్యాలీ

సంతకవిటి, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): రైతుల భూముల రీ-సర్వే పక్కాగా చేపట్టాలని తహసీల్దార్ బి.సత్యం అన్నారు. మంగళవారం మండలంలోని కావలిలో భూముల రీ-సర్వే గ్రామసభ నిర్వహించారు. అనంతరం గ్రామం లో ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా తహ సీల్దారు మాట్లాడుతూ సర్వే జరిగేటప్పుడు రైతులకు తప్పనిసరిగా నోటీసులు ఇస్తామ న్నారు. రీ సర్వేలో ఏ రైతుకూ అన్యాయం జరగదన్నారు.

400 యూనిట్ల రక్తం సేకరణ



రక్తదానం చేస్తున్న విద్యార్థులు, కళాశాల సిబ్బంది

రాజాం, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): స్థానిక జీఎంఆర్ఐటీ, యూత్ రెడ్‌క్రాస్ యూనిట్ ఆధ్వర్యంలో స్థానిక రెడ్‌క్రాస్ శాఖ మంగళవారం రాజాంలోని జీఎంఆర్ఐటీలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించింది. విద్యార్థులు, కళాశాల సిబ్బంది రక్తదానం చేశారు. 400 యూనిట్లు రక్తం సేకరించారు. కార్యక్రమంలో జీఎంఆర్ డైరెక్టర్ జె.గిరీష్, ప్రిన్సిపాల్ సీఎల్‌వీఆర్ఎస్‌వీ ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు రక్తదానం చేయడానికి ముందుకు రావాలన్నారు. రక్తదానం చేయడం తమ వంతు బాధ్యతగా అని భావించాలన్నారు. ఒక యూనిట్ రక్తదానంతో ముగ్గురు ప్రాణాలను కాపడవచ్చునన్నారు. ఇటువంటి మహత్తర కార్యక్రమం తమ కళాశాలలో ఏటా నిర్వహిస్తున్నామన్నారు. ఉమ్మడి జిల్లాలో అత్యధికంగా రక్తదానం చేసేది తమ విద్యార్థులేనన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను, సిబ్బందిని అభినందించారు. కార్యక్రమంలో రాజాం రెడ్‌క్రాస్ బ్రాంచ్ చైర్మన్ కొత్తా సాయిప్రశాంత్‌కుమార్. జాతీయ యువజన అవార్డు గ్రహీత పెంకి చైతన్యకుమార్‌లను సత్కరించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కేవీఎస్ ప్రసాద్, వి.రాంబాబు, అరుణ్‌కుమార్, సత్యనారాయణ, రమణ, సతీష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు

జూట్ కార్మికులకు పింఛన్ ఇవ్వండి

నెల్లిమర్ల, మార్చి 18(ఆంధ్రజ్యోతి): నెలిమర్ల రిటైర్డ్ జూట్ కార్మికులకు ఈపీ ఎఫ్ పింఛన్ వెంటనే అమలు చేయాలని ఈపీఎఫ్ పింఛన్‌దారుల సంఘ జిల్లా నాయకుడు కిల్లంపల్లి రామారావు డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన స్థాని క విలేకరులతో మాట్లాడుతూ జూట్ యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగా రెండేళ్ల నుంచి రిటైర్డ్ కార్మికులకు ఈపీఎఫ్ పింఛన్ అమలు కావడంలేదన్నారు. దీంతో కార్మికులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఇటు పింఛను అందక, అటు గ్రాట్యుటీ అందక ఇబ్బందులు పడుతున్నారన్నారు.

విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించండి


మాట్లాడుతున్న స్టేట్ మోనటరింగ్ అధికారి

నెల్లిమర్ల, మార్చి 18(ఆంధ్రజ్యోతి): సతివాడ మోడల్ పాఠశాలను మరింత ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని స్టేట్ అకడమిక్ మోనటరింగ్ అధికారి కె.ధర్మకుమార్ అన్నారు. మంగళవారం ఆయన సతివాడ ఆదర్శ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 10వ తరగతి విద్యార్థులు పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించడానికి కృషి చేయాలన్నారు. అలాగే ఇంటర్ విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలని సూచించారు. అలాగే ఆయా సబ్జెక్టులలో వెనుకబడిన విద్యార్థులను ముందుకు తీసుకు వచ్చేందుకు ప్రత్యేక శ్రద్ధ కనబరచాలన్నారు. సమావేశంలో ప్రిన్సిపాల్ హెచ్.శైలజ, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్లాస్టిక్ దుకాణాలపై ఆకస్మిక దాడులు

విజయనగరం రింగురోడ్డు, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): నగరంలోని వివిధ ప్రాం తాల్లో ప్లాస్టిక్ దుకాణాలపై నగరపాలక సిబ్బంది మంగళవారం ఆకస్మిక దాడు లు నిర్వహించారు. నగరపాలక సంస్థ కమిషనర్ నల్లనయ్య ఆదేశాలతో ప్రజా రోగ్య అధికారి డాక్టర్ కొండపల్లి సాంబమూర్తి ఆధ్వర్యంలో బొడ్డు కళావతి జంక్షన్, కొత్త అగ్రహారం, గాజులరేగ, పీడబ్ల్యూ మార్కెట్ తదితర ప్రాంతాల్లో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ విక్రయిస్తున్న దుకాణాలపై దాడులు నిర్వహించారు. దాడుల్లో 490 కిలోల ప్లాస్టిక్ సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. వాటిని జిందాల్ వేస్ట్ ఎన ర్జీ ప్లాంట్‌కు తరలించారు. అలాగే వ్యాపారులకు రూ.49 వేలు అపరాధ రుసుం విధించారు. దాడుల్లో పర్యావరణ కార్యదర్శులు పాల్గొన్నారు.

'మిషన్ వాత్సల్య'ను విజయవంతం చేయండి

విజయనగరం రింగురోడ్డు, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం నిర్ధేశించిన మిషన్ వాత్సల్య కార్యక్రమం విజయవంతానికి అందరూ కృషి చేయాలని ఉమెన్ ప్రొటెక్షన్ కార్యదర్శులకు నగరపాలక సంస్థ కమిషనర్ నల్లనయ్య ఆదేశించారు. మంగళవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మిషన్ వాత్సల్య కార్యక్రమం ద్వారా ప్రతి డివిజన్‌లో అవగా హన సదస్సులు నిర్వహించాలన్నారు. ప్రధానంగా బాల కార్మికుల నిర్మూలన, బాల్య వివాహాలు, లైంగిక వేధింపులపై అవగాహన వంటి ప్రభుత్వం నిర్ధేశించిన విషయాలపై చైతన్యం కల్పించాలన్నారు. కార్యక్రమంలో టీపీఆర్వో సింహాచలం, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

చురుగ్గా సర్వేలు

మెరకముడిదాం, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): మండలంలోని 18 గ్రామ సచి వా లయాల పరిధిలో వర్క్ ఫ్రం హోం, పి-4 సర్వేలు చురుగ్గా సాగుతున్నాయని ఎంపీడీవో జి.భాస్కరరావు తెలిపారు. మంగళవారం మండల పరిషత్ కార్యాల యంలో విలేకరులతో ఎంపీడీవో మాట్లాడారు. ఇప్పటికే సచివాలయాల వారీగా సర్వేల తీరును పర్యవేక్షిస్తున్నామన్నారు. ఇప్పటికే ఉత్తరావల్లి, భైరిపురం, సోమ లింగాపురం సచివాలయాల్లో సర్వేను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నామన్నారు. ఇదిలా ఉండగా మండలంలోని సచివాలయాల్లో బుధవారం నుంచి ఆధార్ స్పె షల్ డ్రైవ్ నిర్వహించనున్నాయని ఎంపీడీవో తెలిపారు. తొలి విడత 19 నుంచి 22 వరకు, మలి విడత 25 నుంచి 28 వరకు ఆధార్ డ్రైవ్ నిర్వహిస్తామన్నారు.

పవన్‌కల్యాణ్ చిత్రపటాన్ని ఏర్పాటు చేయండి


కలెక్టర్ అంబేద్కర్‌ని కలిసిన జనసేన నాయకులు

విజయనగరం దాసన్నపేట, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్ర పటం పక్కనే డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ చిత్రపటాన్ని ఏర్పాటు చేయించాలని జనసేన నాయకులు పాలవలస యశస్విని, గురాన అయ్యలు.. కలెక్టర్ అంబేద్కర్‌ను కోరారు. మంగళవారం కలెక్టర్ అంబేద్కర్ ను కలిసి మాట్లాడారు. కార్యక్రమంలో జనసేన నాయకులు పాల్గొన్నారు.

'శక్తి'తో మహిళలకు రక్షణ


విద్యార్థినులకు అవగాహన కల్పిస్తున్న శక్తి బృందాలు

విజయనగరం క్రైం, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): మహిళల రక్షణకు శక్తి మొబైల్ యాప్ తోడ్పడుతుందని ఎస్పీ వకుల్ జిందాల్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. శక్తి మొబైల్ యాప్‌ను ప్రతి మహిళ, యువత ఫోన్‌లో డౌన్‌లోడ్ చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఆపద సమయాల్లో యాప్‌లోని ఎస్‌వోఎస్ బటన్‌ను ప్రెస్ చేస్తే, క్షణాల్లో పోలీసులు మీరున్న ప్రాంతానికి చేరుకుని రక్షణగా నిలుస్తారన్నారు. జిల్లావ్యాప్తంగా బస్టాండ్‌లు, ఆర్టీసీ కాంప్లెక్స్, ముఖ్య కూడళ్లలో విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నామన్నారు.

పంచాయతీ తీర్మానంపై రగడ


విచారణ చేపడుతున్న డ్వామా పీడీ

శృంగవరపుకోట రూరల్, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వసి గ్రామంలో రూ.30 లక్షలతో రోడ్డు నిర్మాణంపై గతంలో చేసిన తీర్మానంపై మంగళవారం రగడ జరిగింది. తన సంతకం లేకుండా తీర్మానం చేశారని సోమవారం కలెక్టర్ గ్రీవెన్స్‌లో సర్పంచ్ పార్వతి ఫిర్యాదు చేశారు. దాంతో డ్వామా పీడీ శారదదేవి, సీఈవో సత్యనారాయణ గ్రామంలో విచారణ చేశారు. ఈ సందర్భంగాద గతంలో పనిచేసిన పంచాయతీ కార్యదర్శిని అధికారులు విచారించారు. గతేడాది నిర్వహించిన గ్రామసభలో పంచాయతీ సర్పంచ్ చేసిన సంతకాలను అధికారులకు కార్యదర్శి చూపించారు. ముందు సంతకం తనది కాదన్న సర్పంచ్.. తర్వాత స్టాంప్ తనది కాదని చెప్పారు. దాంతో గతంలో వివిధ పనులకు ఇదే స్టాంప్ వాడామని విచారణ అధికారులకు పంచాయతీ కార్యదర్శి రికార్డులు చూపించారు. దీనిపై నివేదికను కలెక్టర్‌కు అందిస్తామని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో సతీశ్ తదితరులున్నారు.

సూర్యఘర్‌పై అవగాహన


అవగాహన కల్పిస్తున్న విద్యుత్ శాఖాధికారులు

నెల్లిమర్ల, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): సూర్యఘర్ యోజనను అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఏపీఈపీడీసీఎల్ ఆపరేషన్ టౌన్ డీఈఈ పి.త్రినాథరావు కోరారు. మంగళవారం జరజాపుపేటలో సూర్యఘర్ యోజనపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ పొదుపు చేయడానికి కేంద్ర ప్రభుత్వం సూర్యఘర్ యోజన ప్రవేశపెట్టిందన్నారు. సూర్యఘర్ యోజనకు రాయితీతో కూడిన రుణ సదుపాయం ప్రభుత్వం కల్పిస్తోందన్నారు. కార్యక్రమంలో నగర పంచాయతీ వైస్ చైర్మన్ సముద్రపు రామారావు, జనసేన పార్టీ నాయకులు ఎంఎం.నాయుడు, కౌన్సిలర్లు అవనాపు సత్యనారాయణ, కె.కళావతి, జనసేన నాయకుడు నల్లి శేఖర్, ఎలక్ట్రికల్ ఏఈ పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీలో ఆకస్మిక తనిఖీ


వివరాలు అడిగి తెలుసుకుంటున్న డీఎంహెచ్‌వో

దత్తిరాజేరు, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కోరపు కొత్తవలస పీహెచ్‌సీని మంగళవారం డీఎంహెచ్‌వో జీవనరాణి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సిబ్బంది సమయ పాలన పాటించాల న్నారు. రోగులతో స్నేహపూర్వకంగా మెలగాలన్నారు. అనంతరం మందుల నిల్వ, టీకాలు నిల్వ చేసే ఫ్రిజ్‌ను పరిశీలించారు. టీకాలు నిల్వ చేసే ఫ్రిజ్‌లో టెంపరేచర్‌ను రోజూ రికార్డు చేయాలన్నారు. ఎప్పటికప్పుడు రోగాలపై గ్రామాల్లో అవగాహన కల్పించాలన్నారు. అనంతరం ఆసుపత్రి రికార్డులను ఆమె పరిశీలించారు.

యువతి అదృశ్యంపై ఫిర్యాదు

మెంటాడ, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పోరాం గ్రామానికి చెం దిన ఎం.మంజుల అదృశ్యమైనట్టు ఆమె తండ్రి బంగారునాయుడు మంగళ వారం ఆండ్ర పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈనెల 14న ఉదయం 4 గంటలకు పొలానికి వెళ్లి తిరిగి 7 గంటల ప్రాంతంలో ఇంటికి వచ్చేసరికి తన కుమార్తె మంజుల లేదని ఫిర్యాదులో తెలిపారు. చుట్టుపక్కల వెతికినా ఆచూకీ దొరక లేదన్నారు. ఇదే మండలంలోని పెదమేడపల్లి గ్రామానికి చెందిన రెడ్డి కృష్ణ తన కుమార్తె స్నేహితులు అని, అతనే తన కుమార్తెను తీసుకెళ్లి ఉంటాడని బంగారు నాయుడు ఫిర్యాదులో అనుమానం వ్యక్తం చేశారు. కేసు నమోదు చేశామని ఎస్ఐ సీతారాం తెలిపారు.

కోమటిపల్లిలో మోటారు చోరీ

దత్తిరాజేరు, మార్చి 18(ఆంధ్రజ్యోతి): కోమటిపల్లి సమీపంలో గర్భాం రోడ్డు లోని హనుమాన్ గాయత్రి కల్యాణ మండపంలో ఆదివారం రాత్రి సబ్ మెర్సి బుల్ వాటర్ మోటార్ చోరీ జరిగిందని కల్యాణ మండపం యజమాని పెదమా నాపురం ఎస్ఐ ఆర్.జయంతికి మంగళవారం ఫిర్యాదు చేశారు. బాధితుడు ఫి ర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు. అలాగే మానాపురం సంతతోట వద్ద ఓ వ్యక్తి నుంచి 18 మద్యం సీసాలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశామని ఎస్ఐ జయంతి తెలిపారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత

నెల్లిమర్ల, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): మండలంలోని సారిల్లి జంక్షన్ వద్ద వ్యా నులో అక్రమంగా తరలిస్తున్న 60 బస్తాల పీడీఎస్ బియ్యాన్ని నెల్లిమర్ల పోలీసు లు మంగళవారం పట్టుకున్నారు. 60 బస్తాల్లో సుమారు 3 వేల కేజీల బియ్యం ఉందని పోలీసులు తెలిపారు. బియ్యంతో పాటు వాటిని వ్యానును, తరలిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్టు పోలీసులు తెలిపారు.

సారాతో వ్యక్తి అరెస్టు

వేపాడ, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కృష్ణారాయుడుపేట గ్రామ శివార్లలో వావిలపాడు గ్రామానికి చెందిన వెల్లంకి దేముడును 5 లీటర్ల సారాతో అరెస్టు చేసినట్టు కొత్తవలస ఎక్సైజ్ ఎస్ఐ వీఎస్ రాజు తెలిపారు. దాడుల్లో వీర్రాజు, ప్రసాద్, రమేష్, కేఆర్‌పేట సెక్రటరీ వెంకటేశ్ ఉన్నారన్నారు.

వల్లంపూడి ఎస్ఐపై అట్రాసిటీ కేసు

వేపాడ, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గుడివాడ ఘటనకు సంబంధించి వల్లంపూడి ఎస్ఐ బొడ్డు దేవిపై వల్లంపూడి ఇన్‌చార్జి ఎస్ఐ నవీన్ పడాల్ ఎస్సీ అట్రాసిటీ కేసును మంగళవారం నమోదు చేశారు. ఇందుకు సంబంధించిన వివరాల్లోకి వెళితే.. ఈనెల 11న మండలంలోని గుడివాడలో నిర్వ హించిన వేణుగోపాలస్వామి తీర్థాన్ని పురస్కరించుకుని రాత్రి మహిళలతో నృత్య ప్రదర్శన జరుగుతున్న సమయంలో అదే గ్రామానికి చెందిన గుడివాడ మోహన్ వాటర్ బాటిల్‌తో నీరు తాగుతుండగా ఎస్ఐ దేవి అతడిపై జులుం ప్రదర్శిం చారని, బూతు పదాలు వాడుతూ కులం పేరుతో తిట్టి చేతిలో ఉన్న కర్రతో కొట్టారనేది మోహన్ అభియోగం. నుదిటపై గాయమై రక్తం కారడంతో ముఖం అంతా తడిచిపోయిందని, ఇందుకు సాక్షులు ఉన్నారని పోలీసు ఉన్నతాధికారు లకు రిజిస్టర్ పోస్టులో లేఖను పంపారు. గాయపడిన అనంతరం ఎస్.కోట ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్యం చేయించుకుని తిరిగి గుడివాడ చేరుకుంటే తమపై ఎస్ఐ అక్రమంగా కేసు బనాయించి పోలీస్ స్టేషన్‌కు తీసుకువెళ్లి బంధించారని ఆరోపించారు. కుటుంబ సభ్యులు ఇంటి నుంచి బయటకు రాకుండా పోలీసుల తో కాపలా పెట్టడంతో వెంటనే ఫిర్యాదు చేయలేక పోయామని బాధితుడు తల్లి కృష్ణమ్మ లేఖలో పేర్కొన్నారు. దాంతో జిల్లా పోలీసుల ఆదేశాల మేరకు బొడ్డు దేవిపై ఎస్సీ అట్రాసిటీ కేసు నమోదు అయింది.

ఎస్ఐ దేవిని సస్పెండ్ చేయండి


నిరసన వ్యక్తం చేస్తున్న దళిత కూలీ రైతు సంఘం ప్రతినిధులు, బాధిత కుటుంబ సభ్యులు

వేపాడ, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): గుడివాడ గ్రామానికి చెందిన ఎస్సీ యువకుడు గుడివాడ మోహన్‌ను కులం పేరుతో తిట్టడమే కాకుండా దాడి చేసి గాయపరిచిన వల్లంపూడి ఎస్ఐ బొడ్డి దేవిని జిల్లా పోలీస్ యంత్రాంగం తక్షణమే సస్పెండ్ చేయాలని దళిత కూలీ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, న్యాయవాది గాలి ఈశ్వరరావు, బాధిత కుటుంబ సభ్యులు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద అంబేడ్కర్ విగ్రహం ఎదుట నిరసన తెలిపారు. కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు దేబారికి కిరణ్, రవి తదితరులు పాల్గొన్నారు.

మేకా కాశీవిశ్వేశ్వరుడు మృతి


కాశీవిశ్వేశ్వరుడు (ఫైల్)

విజయనగరం రూరల్, మార్చి 17 (ఆంధ్రజ్యోతి): నగరంలోని పలు స్వచ్ఛంద, కళా, క్రీడాసంస్థల పోషకుడు, వ్యాపారవేత్త, టీడీపీ నాయకుడు మేకా కాశీవిశ్వేశ్వరుడు (75) ఆయన నివాసంలో అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు. రాజకీయాల్లోనూ ఆయన కొనసాగారు. ఒక పర్యాయం మున్సిపల్ కౌన్సిలర్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. ఆయన సతీమణి మేకా అనంతలక్ష్మి రెండుసార్లు విజయనగరం మున్సిపాలిటీ కౌన్సిలర్‌గా కొనసాగారు. మేకా కాశీవిశ్వేశ్వరుడు మృతిపై రాజకీయ నాయకులు, వ్యాపారులు, వివిధ సంస్థల ప్రతినిధులు విచారం వ్యక్తం చేశారు.

మూడో రైల్వేలైన్ బాధితుల ధర్నా


ధర్నా చేస్తున్న బాధితులు

దత్తిరాజేరు, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): పెదమానాపురం మూడో రైల్వేలైన్ బాధితులు స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద మంగళవారం ధర్నా చేపట్టారు. బాధితుల కమిటీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి చిల్ల గోవింద నాయకత్వం వహిం చారు. ఈ సందర్భంగా తహసీల్దారుకు వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వం ఇళ్ల స్థలాలకు, ఇళ్లకు బడ్జెట్ కేటాయిస్తే న్యాయం చేస్తామని తహసీల్దారు బదులివ్వడంతో అందుకు బాధితులు అభ్యంతరం తెలిపారు. గతనెల 7న అధికారులతో మాట్లాడిన అనంతరం స్పష్టమైన హామీ ఇచ్చిన విషయాన్ని బాధితులు తహసీల్దారుకు గుర్తుచేశారు. ప్రస్తుతం మాట మార్చడం సరి కాదన్నారు. అలాగే వంద రోజుల్లో సమస్య పరిష్కరిస్తామని హామీని పక్కన పెట్టి మాట్లాడటం బాధితులను నిలువునా ముంచడమేనని అన్నారు. ధర్నాలో వ్యవసాయ కార్మిక సంఘ జిల్లా అధ్యక్షుడు జి.శ్రీనివాస్, టీడీపీ నాయకులు గేదెల రామసత్యం, డి.గణేష్, బి.వెంకటరమణ, మొండి సతీష్, మహేష్, ఎస్.గోవింద, ఎం.రాము, సరోజిని, గౌరమ్మ, రామకృష్ణ ఉన్నారు.

అర్హులందరికీ పథకాలు అందజేయండి

రేగిడి, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ సంక్షేమం పథకాలను అర్హులం దరికీ అమలు చేయాలని టీడీపీ నేతలు అధికారులకు సూచించారు. మంగళ వారం డీసీసీబీ మాజీ చైర్మన్ దూబ ధర్మారావు ఆధ్వర్యంలో టీడీపీ నేతలు ఎంపీడీవో శ్యామలకుమారి, తహసీల్దారు చిన్నారావును వేర్వేరుగా కలి శారు. లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత పాటించాలన్నారు. ఇకపై ప్రతీ మంగళ వారం, శుక్రవారం మండల కేంద్రంలో ప్రజలకు అందుబాటులో ఉంటామని ప్రకటించారు. వారి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి చర్యలు చేపడతామన్నారు. కార్యక్రమంలో పాలూరి రామినాయుడు, పాలవలస రామచంద్రినాయుడు, రమేష్, శాసపు గోవిందరావు, వై.రామినాయుడు ఉన్నారు.

పంచాయతీ కార్యదర్శులకు పదోన్నతి

బొండపల్లి, మార్చి 18(ఆంధ్రజ్యోతి): మండలలలోని కెరటాం, నెలివాడ పంచాయతీ కార్యదర్శులు ఇద్దరికి గ్రేడ్-5 పంచాయతీ కార్యదర్శుల నుంచి గ్రేడ్-4 పంచాయతీ కార్యదర్శులుగా పదోన్నతులు పొందినట్లు ఎంపీడీవో జి.గిరి బాల తెలిపారు. కెరటాం పంచాయతీ కార్యదర్శి బి.ప్రభుదాస్‌కు జియ్యన్నవలస మండలం, నెలివాడ కార్యదర్శి యడ్ల మహేష్‌కు మెంటాడకు పదోన్నతిపై బదిలీ అయినట్టు తెలిపారు.

సమస్యలు పరిష్కరించాల్సిందే..

● ఇళ్ల స్థలాల కోసం సీపీఎం ర్యాలీ

విజయనగరం దాసన్నపేట, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): ఇళ్లు లేని పేదలకు రెండు సెంట్లు భూమి ఇచ్చి, ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు మంజూరు చేయాలని సీపీఎం నగర కార్యదర్శి రెడ్డి శంకరరావు డిమాండ్ చేశారు. పేదల ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు మంజూరు చేయాలని, టిడ్కో ఇళ్లు తక్షణమే అప్పగించాలన్నారు. సమస్యలను పరిష్కరించకపోతే పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. మంగళవారం కోట జంక్షన్ నుంచి తహసీల్దారు కార్యాలయం వరకూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహసీల్దారు కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం పేదలకు రెండు సెంట్లు భూమి ఇస్తామనే హామీని తక్షణమే అమలు చేయాలన్నారు. సీపీఎం జిల్లా కమిటీ సభ్యురాలు రమణమ్మ మాట్లాడుతూ జగనన్న కాలనీల్లో సదుపాయాలు కల్పించాలన్నారు. మార్చి 31 నాటికి ఇళ్లు పూర్తికాకపోతే రద్దు చేయాలన్న ఆలోచన విరమించుకోవాలన్నారు. కార్యక్రమంలో సీపీఎం ప్రతినిధులు జగన్మోహన్, శ్రీనివాసరావు, రమణ, శాంతమూర్తి, సత్యం తదితరులు పాల్గొన్నారు.



కొత్తవలసలో ఆందోళన చేస్తున్న నాయకులు, కార్యకర్తలు

● కొత్తవలస: పెరిగిన విద్యుత్ చార్జీలను తగ్గించాలంటూ మంగళవారం కొత్తవలస-సబ్బవరం రోడ్డులో సీపీఎం నాయకులు, కార్యకర్తలు కొత్తవలసలో ఆందోళన చేశారు. ప్రజా చైతన్య యాత్రలో బాగంగా పెరిగిన విద్యుత్ చార్జీలకు సంబంధించిన బిల్లులను దహనం చేశారు.

● గజపతినగరం: విద్యుత్ చార్జీల పెంపు తగదని సీపీఎం నాయకులు తెరలాపు కృష్ణ డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని బంగారమ్మపేటలో విద్యుత్ బిల్లుల దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవినీతితో కూడిన సెకీ ఒప్పందాన్ని ముఖ్యమంత్రి తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నిరుపేదలకు సబ్సిడీతో పాటు ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా విద్యుత్ అందజేయాలన్నారు. కార్యక్రమంలో లక్ష్మణ, అచ్చియమ్మ, కె.రాము, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.



విజయనగరంలో సీపీఎం ర్యాలీ

వారి గుండెల్లో 'బ్లాస్టింగ్'

(5వ పేజీ తరువాయి)

చెప్పారు. క్వారీ ఏర్పాటు చేశాక అలాంటిదేమీ లేదని స్థానికులు చెబుతున్నారు. కొన్ని నెలలుగా గ్రామస్థులంతా క్వారీపై గుర్రుగా ఉన్నారు. దీనినుంచి బయట పడడం ఎలా అని తరచూ చర్చించుకుంటున్నారు. స్థానిక అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఎవరూ పట్టించుకోవడం లేదన్న నిర్వేదంలో ఉన్న వారికి కడుపు మండింది. తేడోపేడో తేల్చుకోవాలని మంగళవారం క్వారీకి వద్దకు వెళ్లారు. క్వారీ వద్దంటూ ఆందోళన చేశారు. అదే సమయంలో పేలుడు పదార్థాలు తీసుకొచ్చిన వ్యాన్‌ను అడ్డుకున్నారు. విలేకరులకూ సమాచారం ఇవ్వడంతో మీడియా బృందం వచ్చాక తమ బాధలన్నీ వివరించారు.

● సర్పంచ్ గాలి సన్యాసయ్య, వీఆర్వో సుధీర్‌లను కూడా తీసుకొచ్చి అక్కడ జరుగుతున్న తవ్వకాల తీరును చూపించారు. క్వారీ ఏర్పాటుచేసిన దగ్గర్నుంచి తమకు కంటిమీద కునుకులేకుండా పోయిందన్నారు. చిన్నగా బ్లాస్టింగ్‌లు చేయాల్సి ఉండగా లారీని తీసుకొచ్చి 90అడుగుల మేర గోతులు తవ్వి రిగ్‌బ్లాస్టింగ్ చేస్తున్నారని, దీనివల్ల రోజూ ఇళ్లగోడలు అదురుతున్నాయని, పొలాలు బీడువారుతున్నాయని విన్నవించారు. తాము పొలాల్లో, చెరువుల్లో ఉపాధి పనులు చేసే సమయంలో ఎటువంటి హెచ్చరికలు లేకుండా పేలుళ్లు చేపడుతున్నారని, దీంతో ఆ రాళ్లు తమపై పడతాయేమోనన్న భయంతో పరుగులు తీస్తుంటామని చెప్పారు.

● గ్రామ యువకులు మాట్లాడుతూ ట్రాక్టర్ కంపర్షన్‌తో క్వారీలో గోతులు తీసి పేళుడు చేపట్టాల్సి ఉండగా ఈ యాజమాని అత్యాశతో ఏకంగా లారీలతో రిగ్‌బ్లాస్టింగ్ చేస్తూ ఎక్కువ రాయి తీస్తున్నాడని, ఇది సరికాదని చెబితే తమను తిరిగి బెదిరిస్తున్నాడని వాపోయారు. పేలుళ్లలో నిషేధిత జిలెటిన్‌స్టిక్ వాడుతున్నట్లు తమకు అనుమానాలు ఉన్నాయన్నారు. ఫిర్యాదు చేసినా జిల్లా మైన్స్ అధికారులు కనీసం పట్టించుకోకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

● నిబంధనలు పాటించకుండా నిర్వహిస్తున్న క్వారీని రద్దుచేయాలని, లేనిపక్షంలో తమ సమస్యపై ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రికి లేఖలు రాస్తామని స్థానికులు హెచ్చరించారు. ఇక్కడి పరిస్థితిపై వీఆర్వో సుధీర్ మాట్లాడుతూ పేలుడు పదార్థాలు ఎక్కడ నుంచి వచ్చాయో విచారణ నిర్వహిస్తామని, ఈ వాహనం పోలీసులకు అప్పగిస్తామన్నారు. సర్పంచ్ మాట్లాడుతూ క్వారీ నుంచి రైతులను కాపాడాలని ప్రభుత్వాన్ని కోరారు.

మళ్లీ మైనింగ్

(5వ పేజీ తరువాయి)

మైనింగ్ కార్యకలాపాలు జరుగుతున్నదీ లేనిదీ పరిశీలించారు. ఆయన వెళ్లిన సమయంలో ఎవరూ లేకపోవడంతో తవ్వకాలు జరగలేదని నిర్ధారించారు. మంగళవారం పలువురు విలేకరులు వెళ్లి పరిశీలించగా అక్కడ స్పష్టంగా అక్రమ తవ్వకాలు జరుగుతున్నట్లు కనిపించింది. కూలీలంతా తవ్వకాల పనులు ముగించుకుని ఇంటిముఖం పట్టారు. తాము ఉపాధి పనులకు వెళ్లినట్లు చెప్పడం గమనార్హం. ఇంకొందరు తమకు ఉపాధి లభిస్తోందని, ఉపాధి పోగొట్టవద్దని కోరారు. నిర్వాహకుడు మాత్రం అనుమతి రాకుండానే తవ్వకాలు ప్రారంభించాడు.

అక్రమ మైనింగ్‌ను అడ్డుకుంటాం

బంకురువానివలసతో పాటు ఇంకే గ్రామంలోనైనా అక్రమంగా మైనింగ్ జరిగితే అడ్డుకుంటాం. చట్టపరంగా తగిన చర్యలు తీసుకుంటాం. మైనింగ్ అధికారులను అడిగాను. అక్కడ ఒక క్వారీకి మాత్రమే అనుమతి ఉందని చెప్పారు. రెండో చోట జరుతున్న మైనింగ్‌కు అనుమతి లేదు. ప్రభుత్వం నుంచి ఎటువంటి అనుమతి లేకుండా మైనింగ్ జరిపితే చర్యలు తప్పవు.

- జేవీఎస్ఎస్ రామ్మోహనరావు, ఆర్డీవో, బొబ్బిలి

తెరపైకి వస్తూ.. పోతూ

(5వ పేజీ తరువాయి)

మరింత అభివృద్ధికి అవకాశం కలుగుతుంది. రాజాం, పాలకొండ ప్రాంతీయులకు రైల్వే రవాణా అంటే గగనమే. ఇటు చీపురుపల్లి, అటు శ్రీకాకుళం రోడ్డు వెళ్లి రైలెక్కాలి. దీంతో దూర ప్రాంతాలు వెళ్లాల్సిన వారు ప్రైవేటు బస్సులను ఆశ్రయిస్తున్నారు. చీపురుపల్లిలో రైల్వే వంతెన నిర్మాణ పనుల నేపథ్యంలో రోడ్డు రాకపోకలు సైతం నిలిచిపోయాయి. దీంతో రాజాం, పాలకొండ నియోజకవర్గాల ప్రజలు ఆపసోపాలు పడుతున్నారు.

పాత ప్రణాళిక ఇలా..

ఉమ్మడి శ్రీకాకుళంలో ఉన్నప్పుడు రాజాం పారిశ్రామికంగా ఎంతో వృద్ధి సాధించింది. ఆ సమయంలో పొందూరు నుంచి రాజాం మీదుగా బొబ్బిలికి ప్రత్యేక రైల్వేలైన్ నిర్మించాలన్నది ప్లాన్. కానీ ప్రతి రైల్వే బడ్జెట్‌లో సర్వేకు సంబంధించి డీపీఆర్‌కు ఆమోదం తెలుపుతారని ఆశించడం, తర్వాత భంగపడడం పరిపాటిగా మారింది. రాజాంలో దాదాపు 20 పరిశ్రమలుండేవి. జూట్, సిమెంట్, ప్లాస్టిక్, సింథటిక్, విద్యుత్ వైర్లు, పైపుల తయారీ వంటి పరిశ్రమలను ఇక్కడ ఏర్పాటుచేశారు. అందులో జూట్ పరిశ్రమలు ఏడు నడిచేవి. వేలాది మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి దొరికేది. ముడిసరుకుల కొరతతో పాటు రవాణా సౌకర్యం లేక పలు పరిశ్రమలు మూతపడుతూ వచ్చాయి.

జూట్ పరిశ్రమ తిరోగమనం

రాజాం పరిసర ప్రాంతాల్లో జుట్ పరిశ్రమలపై ఆధారపడి వేలాది మంది బతికేవారు. అటు గోగునార సాగుచేసి రైతులూ ఉపాధి పొందేవారు. గతంలో కేంద్ర జౌళిశాఖ ఆధ్వర్యంలో జూట్ కార్పొరేషన్ రాజాంలో కార్యకలాపాలు సాగించేది. రైతులకు సాగు ప్రోత్సాహకాలతో పాటు పరిశ్రమల నిర్వహణకు రాయితీలిచ్చేది. నేడు జూట్ కార్పొరేషన్ రాష్ట్రం నుంచే వెళ్లిపోయింది. ప్రోత్సాహం లేక రైతులు గోగునార సాగును తగ్గించారు. కొన్నాళ్లు పశ్చిమబెంగాల్ నుంచి గోగునారను తెప్పించిన పరిశ్రమల యాజమాన్యాలు లారీల్లో తెప్పిస్తుండడంతో రవాణా చార్జీలు భారంగా భావించాయి. అదే రైలు మార్గం ఉంటే ముడిసరుకుల దిగుమతితో పాటు ఉత్పత్తుల ఎగుమతి కూడా పెరిగే అవకాశం ఉంది. అందుకే ఈ ప్రాంత ప్రజాప్రతినిధులు రైల్వేలైన్ నిర్మాణంపై దృష్టిపెట్టాలని ప్రజలు కోరుతున్నారు.

దశాబ్దాలుగా మార్పు లేదు

రాజాం రైల్వేలైన్ విషయంలో దశాబ్దాలుగా మార్పు రావడం లేదు. విజయనగరం నుంచి పలాసకు ప్రత్యేక లైన్ వేస్తామని చెప్పడంతో ఆశించాం. ఎనిమిది నెలల కిందట సర్వే అని చెప్పుకొచ్చారు. ఆ సర్వే ఏ స్థితిలో ఉందో తెలియడం లేదు. ఇప్పటికైనా ఈ ప్రాంత ప్రజాప్రతినిధులు రైల్వేలైన్‌పై దృష్టిపెట్టాలి. కేంద్ర రైల్వేశాఖపై ఒత్తిడి తీసుకురావాలి.

- గోపాలరావు, జూట్ కార్మికుడు, రాజాం

సర్వే ఆలస్యం

(5వ పేజీ తరువాయి)

అడుగుతున్న వివరాలు చెప్పేందుకు కొంత మంది ముందుకు రావడం లేదు. ● సర్వే ద్వారా గుర్తించిన వివరాల ఆధారంగా ఎక్కడ ప్రభుత్వ పథకాలను రద్దు చేస్తారోనన్న భయం వారిని వెంటాడుతోంది. పలు కుటుంబాలకు కార్లు, ట్రాక్టర్లు, భూములు ఉన్నాయి. ఇలాంటి వారు రేషన్ కార్డులను విడదీసేయడం ద్వారా సంక్షేమ పథకాలను పొందుతున్నారు. గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులు సర్వే సమయంలో అడుగుతున్న పశ్నలకు సమాధానం రాబట్టడంతో పాటు ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేసిన తరువాత కుటుంబ సభ్యుల బయోమెట్రిక్‌ను తీసుకుంటున్నారు. బయోమెట్రిక్ ద్వారా తీసుకుంటున్న సంతకం వల్ల సంక్షేమ పథకాలను తీసేస్తారన్న అపోహ నెలకొంది. ఈ కారణంతో చాలా మంది సర్వేకు సహకరించడం లేదు. ఓటీపీలు చెప్పడం లేదు. దీంతో సర్వే వేగంగా జరగడం లేదు. సర్వేకు సంక్షేమ పథకాలతో ఎటువంటి సంబంధం లేదని చెప్పేందుకు సచివాలయ ఉద్యోగులకు తలప్రాణం తోకకు వస్తోంది.

● సర్వే పూర్తి చేసిన తరువాత గ్రామ సభలు నిర్వహిస్తారు. అక్కడే గ్రామంలో ఉన్న ప్రవాసాంధ్రులు (ఎన్ఆర్ఐ), సంపన్నులు (ధనిక కుటుంబాలు)తో చర్చిస్తారు. ఈ ప్రక్రియ పూర్తయితే ఉగాదికొ కార్యాచరణకు దిగాలని ప్రభుత్వం భావిస్తోంది. గుర్తించిన పేద కుటుంబాలకు ప్రభుత్వం ఆర్థిక సహాయం చేయదు. సహాయం అందించే ఎన్ఆర్ఐ, సంపన్న కుటుంబాలకు అప్పగిస్తారు. వారిచ్చే ప్రోత్సాహంతో పేద కుటుంబాలు ఎదిగేలా ప్రభుత్వం చూస్తుంది. సలహాలు, సూచనలతో కొందరు పరోక్షంగా సహాయం అందిస్తే, గ్రామాలు, కుటుంబాలను దత్తత తీసుకొని ప్రత్యక్షంగా ఇంకొందరు సహాయం చేస్తారని ప్రభుత్వం భావిస్తోంది.

ఒకే గదిలో మూడు తరగతులు

● వెంకటరమణపేట ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత

● మూలకు చేరిన ఆర్వో ప్లాంట్

● కట్టెల పొయ్యిపై వంట

శృంగవరపుకోట రూరల్, మార్చి 18(ఆంధ్రజ్యోతి): వెంకటరమణపేట ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతోంది. మూడు నుంచి పదో తరగతి వరకు సుమారు 190మంది విద్యార్థులున్న ఈ పాఠశాలలో ఒక హెచ్‌ఎం, ఏడుగురు ఉపాధ్యాయులు ఉన్నారు. ముగ్గురు ఉపాధ్యాయుల కొరత ఉంది. దీంతో ఒకే గదిలో 3, 4, 5 తరగతుల విద్యార్థులకు బోధించాల్సి వస్తోంది. అలాగే మధ్యాహ్న భోజనం పథకం వంటలను కట్టెల పొయ్యిపై వండడంతో పొగ వ్యాపించి, విద్యార్థులు ఇబ్బందులు పడు తున్నారు. మధ్యాహ్న భోజనం కూడా బాగుండడం లేదని విద్యార్థులు ఆరోపి స్తున్నారు. అలాగే ఇక్కడ గత ప్రభుత్వ హయాంలో ఏర్పాటుచేసిన నాణ్యతలేని ఆర్వో ప్లాంట్ మూలకు చేరింది. పాత ఆర్వో ప్లాంటును తొలగించి, నాణ్యమైన కొత్త ఆర్వో ప్లాంట్‌ను ఏర్పాటు చేసి, విద్యార్థులకు శుద్ధజలం అందజేయాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. ఆహార పదార్థాలు రుచికరంగా ఉండేలా చూడాలని కోరుతున్నారు.



పాడైన ఆర్వో ప్లాంట్



కట్టెలపొయ్యిపై వండుతున్న దృశ్యం



ఒకే గదిలో మూడు తరగతుల విద్యార్థులు ఉన్న దృశ్యం

ఉపాధ్యాయుల కొరత ఉంది

ఆర్వో ప్లాంట్‌ను గత ప్రభుత్వంలో ఇచ్చారు. ఎన్నిసార్లు బాగు చేయించినా ఫలితం ఉండడం లేదు. పాఠశాలలో ముగ్గురు ఉపాధ్యాయుల కొరత ఉంది. దీంతో మూడు తరగతులను ఒకే గదిలో నిర్వహిస్తున్నాం. ఈ మధ్య ప్రభుత్వం కొత్త బియ్యం అందించింది. దీంతో కొద్దిరోజులు భోజనం బాగోలేదు. ప్రస్తుతం ఆ సమస్య లేదు.

- లక్ష్మి, హెచ్‌ఎం, జడ్పీ ఉన్నత పాఠశాల, వెంకటరమణపేట

విద్యుత్ చార్జీలు తగ్గించాలి



విద్యుత్ బిల్లులను దహనం చేస్తున్న దృశ్యం

బొబ్బిలి రూరల్, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): ట్రూఅప్ చార్జీలను రద్దుచేసి, పెరిగిన విద్యుత్ చార్జీలను తగ్గించాలని సీపీఎం మండల కన్వీనర్ ఎస్.గోపాలం డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం ఎం.బూర్జవలసలో విద్యుత్ బిల్లులను దహనం చేసి, నిరసన తెలిపారు. విద్యుత్ చార్జీలకు వ్యతిరేకంగా పోరాటం చేస్తామని హెచ్చరించారు. సీపీఎం నాయకులు పాల్గొన్నారు.

'తోటపల్లి'కి మహిళా వలంటీర్లు

గరుగుబిల్లి, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): తోటపల్లి వేంకటేశ్వర, కోదండరామస్వామి దేవస్థానాలకు మహిళా వలంటీర్లను నియమించారు. ఆలయ అభివృద్ధి ట్రస్ట్ కార్యదర్శి డి.పారినాయుడు మంగళవారం స్థానిక విలేకర్లతో మాట్లాడారు. దేవస్థానానికి అధిక సంఖ్యలో భక్తులు తరలి వస్తున్నారని, దీంతో పారిశుధ్య కార్యక్రమాల నిర్వహణకు వలంటీర్లను నియమించామని చెప్పారు.

ఉపాధి పనుల పరిశీలన

పార్వతీపురం రూరల్, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): పెద్ద బండపల్లి గ్రామంలో ఉపాధి హామీ పథకం మెటీరియల్ కాంపోనెంట్ నిధులతో చేప డుతున్న పనులను జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు లావణ్యకుమార్ మంగళవారం పరిశీలించారు. మెటీరియల్ కాంపోనెంట్ నిధులతో చేపడుతున్న పనులు ప్రజలకు ఉపయోగపడేలా చేపట్టడం ఆనందంగా ఉందన్నారు. ఏపీవో కృష్ణారావు, ఫీల్డ్ అసిస్టెంట్ బి.తిరుపతిరావు పాల్గొన్నారు. ● బాడంగి: పిన్నవలస గ్రామంలో ఉపాధి పనుల్లో భాగంగా చేపడుతున్న ఫారం పాండ్స్ పనులను ఎంపీడీవో ఎస్.రామకృష్ణ మంగళవా రం పరిశీలించారు. ఫారం పాండ్స్‌తో భూగర్భ జలాల స్థాయిని పెంచవచ్చని ఆయన చెప్పారు. 259 ఫారం పాండ్స్ ఏర్పాటు లక్ష్యంగా పెట్టుకున్నామని ఆయన తెలిపారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత

బలిజిపేట, మార్చి 18(ఆంధ్రజ్యోతి): గళావల్లి గ్రామంలో మంగళవారం 8.78 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని శ్రీకాకుళం విజిలెన్స్ అధికారులు పట్టుకున్నారు. గ్రామానికి చెందిన మామిడిపాక రామారావు ఇంటల్లో నిల్వ ఉన్న పీడీఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకుని, ఆయనపై కేసు నమోదు చేసినట్టు విజిలెన్స్ ఎస్ఐ రామారావు రెవెన్యూ అధికారులకు తెలిపారు. పట్టుకున్న బియ్యాన్ని గళావల్లి రేషన్ డీలర్ ఎ.శ్రీరామ్మూర్తికి అప్పగించారు. ఈ తనిఖీల్లో విజిలెన్స్ అధికారులు, వీఆర్వో రాంబాబు ఉన్నారు.

చోరీ కేసులో వ్యక్తుల అరెస్టు

పాలకొండ, మార్చి 18(ఆంధ్రజ్యోతి): ఏటీఎం కార్డులు క్లోనింగ్ చేసే ముంబైకు చెందిన ముఠాను స్థానిక పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. వారి నుంచి రూ.4.10 లక్షల నగదు, 72 ఏటీఎం కార్డులు, ఓ కారును స్వాధీనం చేసుకున్నారు. గత కొద్ది రోజుల కిందట వీరు పాలకొండలో ఏటీఎం కార్డుల క్లోనింగ్‌కు పాల్పడ్డారు. వీరిని పట్టుకోవడంలో చొరవ చూపిన డీఎస్పీ రాంబాబు, సీఐ చంద్రశేఖర్, పాలకొండ ఎస్ఐ ప్రయోగమూర్తి, సిబ్బందిని ఎస్పీ మాధవరెడ్డి అభినందించారు.

సమయ పాలన పాటించండి

● జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి జీవనరాణి

రామభద్రపురం, మార్చి 18(ఆంధ్రజ్యోతి): వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి జీవనరాణి అన్నారు. మండలంలోని ఆరికతోట, రామభద్రపురం పీహెచ్‌సీలను ఆమె మంగళవారం సందర్శించారు. ఈసందర్భంగా ఆమె వైద్య సిబ్బంది హాజరుపట్టీని పరిశీలించారు. ఆన్‌లైన్‌లో కూడా అటెండెన్స్ చూశారు. అనంతరం ఓపీ రిజిస్టర్, ల్యాబ్‌లను పరిశీలించారు. డెలివరీ కేసులు, మందుల పరిస్థితిపై ఆరా తీశారు. వేసవిలో జ్వరాలు వచ్చే అవకాశం ఉన్నందున వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు సిద్ధంగా ఉంచుకోవాలని ఆమె సూచించారు. ఆరికతోట పీహెచ్‌సీలో నాలుగు జ్వరాల కేసులు వచ్చాయని, వీరికి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. అనంతరం పీహెచ్‌సీలోని సమస్యలను వైద్యుడు దిలీప్‌కుమార్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆరికతోట పీహెచ్‌సీ వైద్యాధికారిణి అపర్ణ, ఈవో మల్లికేశ్వరరావు, పీహెచ్ఎన్ పద్మావతి, ఫార్మాసిస్టు పొట్టా కిశోర్ పాల్గొన్నారు.



రికార్డులు పరిశీలిస్తున్న డీఎంహెచ్‌వో జీవనరాణి

కందకాల తవ్వకం ఆపాలి

సీతానగరం, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): మండలంలో అమ్మాదేవి కొండ చుట్టూ ఏనుగుల జోన్ కోసం చేపడుతున్న కందకాల తవ్వకం పనులు నిలుపుదల చేయాలని ఐక్య కార్యాచరణ కమిటీ సభ్యులు డిమాండ్ చేశారు. ఈ మేరకు అప్పయ్యపేట, జోగింపేట, గుచ్చిమి, తాన్న సీతారాంపురం, పులిగుమ్మి, గదబవలస, రేపటివలస, తామరఖండి గ్రామాల ప్రజల సహకారంతో మంగళవారం ఆ పనులను అడ్డుకున్నారు. రైతు సంఘం నాయకుడు ఎం.కృష్ణమూర్తి మాట్లాడుతూ కొండ పరిసర ప్రాంతాల్లో గత 50 ఏళ్లుగా పేదలు సాగు చేస్తున్న భూములకు ప్రభుత్వం పట్టాలు మంజూరు చేసిందని తెలిపారు. ముందస్తు సమాచారం ఇవ్వకుండా, ప్రజాభి ప్రాయ సేకరణ చేయకుండా ప్రజలను ఇబ్బందులకు గురిచేయడం తగదన్నారు. నిరసనలో ఐక్య కార్యాచరణ, రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.



కందకాల పనుల వద్ద నిరసన తెలుపుతున్న నాయకులు

స్టాఫ్ నర్సులకు శిక్షణా ధ్రువపత్రాల పంపిణీ

పార్వతీపురం, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): పీహెచ్‌సీల్లో సాధారణ ప్రసవాలు మెరుగు పడేందుకు శిక్షణ వినియోగించుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎస్.భాస్కరరావు స్టాఫ్ నర్సులకు సూచించారు. సాధారణ ప్రసవాలపై రీఓరియెంటేషన్ శిక్షణ పూర్తి చేసుకున్న స్టాఫ్‌నర్సులకు మంగళవారం స్థానిక ఆరోగ్య కార్యాలయంలో ఆయన ధ్రువపత్రాలను అందించారు. ఈ కార్య క్రమంలో జిల్లా ప్రోగ్రాం అధికారులు టి.జగన్మోహన్‌రావు, ఎం.వినోద్ కుమార్, డీపీహెచ్ఎన్‌వో ఉషారాణి పాల్గొన్నారు.



ధ్రువపత్రాలు అందిస్తున్న డీఎంహెచ్‌వో భాస్కరరావు



పాతబస్టాండ్ వెళ్లే దారిలో ఇలా..

ప్రతినిత్యం ట్రాఫిక్

పార్వతీపురంటౌన్, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని ప్రధాన కూడళ్లలో ప్రతినిత్యం ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయి. భారీ వాహనాల రాకపోకలే దీనికి కారణంగా చెప్పుకోవచ్చు. ఆర్టీసీ కాంప్లెక్స్, పాతబస్టాండ్‌కు వెళ్లే దారిలో విశాఖపట్నం, ఒడిశా, ఇతర రాష్ట్రాలకు భారీ వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. దీంతో ద్విచక్ర వాహన చోదకులు, పాదచారులు ఇబ్బందులు పడుతున్నారు.

ఘనంగా పునీత జోజప్ప జయంతి

బొబ్బిలి, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): స్థానిక ఆర్‌సీఎం చర్చి పరిధిలో క్రైస్తవులంతా మంగళవారం పునీత జోజప్ప జయంతిని ఘనంగా నిర్వహించారు. స్థానిక చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం పట్టణంలో జోజప్ప విగ్రహాన్ని ఊరేగించారు.



బొబ్బిలిలో ఊరేగింపు నిర్వహిస్తున్న క్రైస్తవులు

న్యూస్ బాక్స్

నేటి నుంచి ఆధార్ శిబిరాలు

బొబ్బిలి రూరల్, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పలు గ్రామాల్లో ఈనెల 19వ తేదీ నుంచి 22వ తేదీ వరకు ఆధార్ శిబిరాలు నిర్వహిస్తామని ఎంపీడీవో పి.రవికుమార్ తెలిపారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. 19, 20 తేదీల్లో అలజంగి, కోమటిపల్లి గ్రామ సచివాలయంలో, 21, 22 తేదీలలో కారాడ, కాశిందొరవలస సచివాలయాల్లో శిబిరాలు నిర్వహిస్తామని చెప్పారు.

చలివేంద్రాలు ఏర్పాటు చేయండి

వీరఘట్టం, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని ఎంపీడీవో బి.వెంకటరమణ అన్నారు. ఈ మేరకు మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో ఆయన పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని, ఇంటి పన్నుల వసూలు చేయాలని సూచించారు. పంచాయతీ విస్తరణాధికారి టి.రమణ మూర్తినాయుడు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

25 నుంచి కైలాసనాథస్వామి జాతర

గుమ్మలక్ష్మీపురం, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): గుమ్మలక్ష్మీపురంలో ఈనెల 25వ తేదీ నుంచి ఐదు రోజుల పాటు కైలాసనాథ స్వామి జాతరను నిర్వహించనున్నారు. ఈ మేరకు సర్పంచ్ బి.గౌరీశంకరరావు ఆధ్వర్యంలో మంగళవారం పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

గుమ్మలక్ష్మీపురం తహసీల్దార్‌గా శేఖర్

గుమ్మలక్ష్మీపురం: గుమ్మలక్ష్మీపురం డిప్యూటీ తహసీల్దార్‌గా పనిచేస్తున్న నిమ్మక శేఖర్‌ను ఫుల్ ఎడిషనల్ చార్జి తహసీల్దార్‌గా నియమిస్తూ కలెక్టర్ శ్యాంప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు శేఖర్ మంగళవారం పదవీ బాధ్యతలు చేపట్టారు.

జీడి పంటకు మద్దతు ధర కల్పించాలి

బలిజిపేట, మార్చి 18(ఆంధ్రజ్యోతి): జీడి పంట కిలోకి రూ.200, ఎనభై కిలోలకు రూ.16వేలు మద్దతు ధర ఇవ్వాలని రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో డీటీకి వినతిపత్రం అందజేశారు.

శక్తి యాప్‌పై అవగాహన

పాలకొండ, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): పాలకొండ ఆర్టీసీ కాంప్లెక్స్‌లో మంగళవారం శక్తి టీమ్ సభ్యులు శక్తి యాప్‌పై మహిళలకు అవగాహన కల్పించారు. యాప్ ఎలా వినియోగించాలో వివరించారు. ఈ యాప్ ద్వారా 100, 112ను కాల్ చేయవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ, ఇద్దరు కానిస్టేబుళ్లు, మహిళా కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

● బొబ్బిలి: శక్తి యాప్‌పై శక్తి టీం ఎస్ఐ జ్ఞానప్రసాద్ తమ బృందంతో మంగళవారం బొబ్బిలిలోని పలు కళాశాలల్లో, ముఖ్యమైన కూడళ్లలో అవగాహన కల్పించారు. ప్రతి మహిళ తన సెల్‌ఫోన్‌లో శక్తి యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. పలువురు యువతులతో యాప్‌ను డౌన్‌లోడ్ చేయించి, పనిచేసే విధానాన్ని వారికి వివరించారు. ఆయన వెంట ఏఎస్ఐ శ్రీహరి తదితర సిబ్బంది పాల్గొన్నారు.

పన్నులు చెల్లించండి

బొబ్బిలి, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగుస్తుండడంతో పన్నుల వసూళ్ల లక్ష్యాలను పూర్తి చేసేందుకు మున్సిపల్ యంత్రాంగం మంగళవారం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించింది. ఇందులోని భాగంగా రాజ్‌మహల్ ప్రాంతం, విద్యుత్ కార్యాలయం వెనుక ప్రాంతాల్లో బకాయిలను వసూలు చేసేందుకు అధికారులు బోర్డులను పాతించారు. వెంటనే బకాయిలను, ఖాళీ స్థలాల పన్నులను చెల్లించకపోతే మున్సిపల్ చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. స్థానిక కోరాడవీధి సచివాలయం పరిధిలో మంగళవారం నిర్వహించిన స్పెషల్ డ్రైవ్‌లో మున్సిపల్ కమిషనర్ లాలం రామలక్ష్మి పాల్గొన్నారు. రూ.60వేల బకాయిలను వసూలు చేశారు. కార్యక్రమంలో ఆర్వో నాగరాజు, ఆర్ఐ సురేష్ బాబు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



పార్వతీపురం: టగ్ ఆఫ్ వార్ ఆడుతున్న ఎమ్మెల్యే విజయచంద్ర



కురుపాం /గుమ్మలక్ష్మీపురం: వాలీబాల్ పోటీలో ప్రభుత్వ విప్ జగదీశ్వరి

క్రీడా పోటీల్లో ఎమ్మెల్యేలు

పార్వతీపురం/ కురుపాం /గుమ్మలక్ష్మీపురం, మార్చి18 (ఆంధ్రజ్యోతి): విజయవాడలోని ఇందిరాగాంధీ స్టేడియంలో రాష్ట్ర ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం ఏపీ లెజిస్లేటర్స్ స్పోర్ట్స్ మీట్-2025 నిర్వహించారు. ఇందులో రాష్ట్రంలోని ఎమ్మెల్యేలు, మంత్రులు పాల్గొన్నారు. పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ చంద్ర, ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి కూడా ప్రజాప్రతినిధులతో కలిసి వివిధ క్రీడా పోటీల్లో పాల్గొన్నారు.

నారాయణమ్మ కుమారులకు కౌన్సిలింగ్

రామభద్రపురం, మార్చి 18(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని శ్రీరాంనగర్ కాలనీకి చెందిన గంట నారాయణమ్మ తన కుమారులు తనను పట్టించుకోవడం లేదని కలెక్టర్ గ్రీవెన్స్‌సెల్‌లో సోమవారం ఫిర్యాదు చేశారు. ఈ మేరకు మంగళవారం స్థానిక ఎస్ఐ వెలమల ప్రసాదరావు.. బాధితురాలు కుమారులు గంట రామారావు, గంట శంకరరావులను పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి, కౌన్సిలింగ్ ఇచ్చారు. వృద్ధురాలైన తల్లి బాగోగులు చూడాల్సిన బాధ్యత కుమారులపై ఉందన్నారు. ఆమె అనారోగ్యం పాలైనప్పటికీ కూడా కొడుకులు పట్టించుకోకపోవడం భావ్యం కాదన్నారు. ఎస్.కోటలో ఎస్టీవోగా పనిచేస్తున్న రామారావు ఈమెను నిత్యం వేధించడంపై కూడా ప్రశ్నించారు. అయితే ఎస్టీవో రామారా వు మాట్లాడుతూ తానెప్పుడు తల్లి బాగోగులు చూసేవాడినని, తన చిన్న తమ్ముడు శంకరరావుతో విబేధాల వల్లే తల్లికి దూరమయ్యానని తెలిపారు.

దోషులను శిక్షించాలి

పాలకొండ, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఎల్ఎల్‌పురంలో సోమవారం రజక కులానికి చెందిన రేజేటి శేఖర్‌ను విద్యుత్ స్తంభానికి కొట్టడం అన్యాయమని సీపీఎం జిల్లా నాయకుడు దావాల రమణారావు అన్నారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న శేఖర్‌ను ఆయన మంగళవారం పరామర్శించారు. దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇటువంటి చర్యలు గ్రామాల్లో మానుకోవాలన్నారు. అలాగే దోషులను కఠినంగా శిక్షించాలని సీపీఎం ఎంఎల్ జిల్లా కార్యదర్శి పి.భాస్కరరావు డిమాండ్ చేశారు. శేఖర్‌ను పరామర్శించి ధైర్యం చెప్పారు.

పింఛన్‌దారులకు అసౌకర్యం కలగకుండా చర్యలు

గరుగుబిల్లి, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): సచివాలయాల పరిధిలోని పింఛన్‌దారులకు అసౌకర్యం కలగకుండా ఉండేలా అవసరమైన చర్యలు చేపడుతున్నామని ఎంపీడీవో జి.పైడితల్లి తెలిపారు. మంగళవారం ఉద్దవోలు సచివాలయంలో సిబ్బందికి ఆమె నూతన యంత్ర డివైస్‌లను అందించారు. గతంలో అందించిన పరికరాలు మొరాయించడంతో కొంతమేర అసౌకర్యం నెలకొందన్నారు. 13 సచివాలయాలకు డివైస్‌లు అందించామని ఆమె తెలిపారు.

పాఠశాల ప్రహరీ నిర్మాణానికి చర్యలు

పాలకొండ, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): పాలకొండ బాలికల హైస్కూల్ వద్ద కూలిన రక్షణ గోడను కట్టించేందుకు టీడీపీ నాయకుడు పల్లా కొండబాబు ముందుకొచ్చారు. ఈ పాఠశాల ప్రహరీ గతంలో కూలిపోయింది. దీంతో విద్యార్థినులు సౌచాలయాలకు వెళ్లడానికి ఇబ్బంది ఏర్పడింది. హెచ్‌ఎం శ్రీదేవి అధికారులను కలిసి నిధులు మంజూరు చేయమని కోరారు. ఈక్రమంలో కొండబాబు సూచనతో నగర పంచాయతీ చైర్‌పర్సన్ పల్లా ప్రతాప్ పాఠశాలను పరిశీలించారు. గోడ నిర్మాణానికి అంచనా వేశారు.